జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 12 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 5



## రక్తహీనత నిర్ధారణ పరీక్షలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రంను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికిల్సెల్ ఎనిమియా, రక్తహీనత పుట్టుకతో సంక్రమిస్తుదని వారి చికిత్స కోసం క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను

మిగతా 2 లో...






## అంగన్వాడీ బడులు...
2 లో..
# సమస్యల లోగిళ్లు

- అరకొర వసతులు.. అద్దె భవనాల్లోనే చదువులు..
- మినీ నుంచి మెయిన్ కు..
- సంతోషం లేని ప్రమోషన్లు
- మంత్రి సీతక్క తొలి సంతకం ఎటుపాయే
- జీతాలు రాక అంగన్వా"డీలా"
- మంత్రి సీతక్క దృష్టి సారించాలి
- వేడుకుంటున్న అంగన్వాడి ఉపాధ్యాయులు

◆ కొత్తగూడెం, ప్రజాజ్యోతి

అంగన్వాడి కేంద్రాలు వంద శాతం అందుబాటులో ఉండాలని పిల్లలు లేరని సాకుతో అంగన్వాడి కేంద్రాలను మూసి వేయడం సరికాదని రానున్న విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని ప్రతి కేంద్రంలో కనీసం 20 మంది చిన్నారులు ఉండేటట్టు బడిబాట తరహాలో గ్రామాల్లో చిన్నారులను గుర్తించి కేంద్రంలో చేర్పించాలని, చిన్నారులకు అందించే పోషికాహారాలు నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి గ్రేడింగ్ ఇస్తామని మంచి గ్రేడింగ్ వచ్చిన కేంద్రాల సిబ్బందినీ ఎంపికైన జిల్లా అధికారులకు అవార్డులు ప్రకటిస్తామని ఈ మాటలన్నీ సాక్షాత్తు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ రాష్ట్రంలో పలు జిల్లాలలో అనేక చోట్ల అరకోర వసతులతో అంగన్వాడి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. వెట్టి చాకిరి నడుమ అంగన్వాడి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీచాలని జీతాలతో బ్రతుకు వెళ్లదీస్తున్నారు.




## వరంగల్ సభను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ సభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపు

**భద్రాచలం, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ):** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. భద్రాచలంలో శుక్రవారం వరంగల్ లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించి నిర్వహించి నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఏప్రిల్ 27న గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండా రెప రెపలాడాలన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు, అయినా బాధ లేదు, రేపోమాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో...





## మినరల్ వాటర్...
2 లో..
# సురక్షితమేనా..?

- ఇష్టారాజ్యంగా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు..!
- నాణ్యత ప్రమాణాలు గాలికి..?
- క్యాన్ లను శుభ్రం చేయని నిర్వాహకులు..?
- వేసవి తాకిడికి పెరిగిన వినియోగం..!
- తయారీపై పర్యవేక్షణ కరువు..?
- అసలు వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయా..?
- తనిఖీలు నిర్వహించని అధికారులు..?

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి

ఇల్లందుతో పాటు పరిసర ప్రాంతాల్లో తయారవుతున్న మినరల్ వాటర్ సుర క్షితమేనా అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో సుమారుగా 80 శాతానికి పైగా మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. ఎక్కడికి వెళ్లినా కానీ ఎవరైనా మంచిని ఇస్తే మినరల్ వాటరా లేవా.. అని అడిగే పరిస్థితి నెలకొంది. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఈ మధ్య కాలంలో ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఈ వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి. ప్రధానంగా నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? నీటి నమూనాలు సేకరిస్తున్నారా..? తదితర అనేక అనుమానాలు సైతం వ్యక్తమ వుతున్నాయి.

## రక్తహీనత నిర్ధారణ పరీక్షలను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

బట్టి నెలకు, రెండు నెలలకు, మూడు నెలలకు ఒకసారి చొప్పున వారికి రక్తం ఎక్కించి వారిని కాపాడాల్సిన ఉంటుందని, ప్రజలందరూ వైద్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కోసం 1800 వ్యాధి నిర్ధారణ కిట్స్ రూ.5 లక్షల వ్యయంతో ఐటీసీ పీఎస్పీడీ సారపాక వారు అందించారని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోపర్సిస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రయివేటు లేబరేటరీలలో రూ.2 వేలు పరీక్షలకు ఖర్చవుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటరు డా.ఎస్ఎల్ కాంతారావు, వై.సూర్య నారాయణ, జి.రాజారెడ్డి, వి.కామేశ్వరావు, గోళ్ళ భూపతిరావు, జి. సంజీవరావు పాల్గొన్నారు.

## వరంగల్ సభను కనివిని ఎరుగని రీతిలో జయప్రదం చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

అన్ని అంశాల్లో విఫలమైందన్నారు. హామీల అమలు దగ్గర నుంచి పాలన పరమైన నిర్ణయాల వరకు అబాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ ఇన్చార్జి మానె రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహమూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి లు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**టేకులపల్లి, ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి :** మండలంలోని చింతలంక గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైన ఈ ఘటన మండలంలో చోటు చేసుకుంది. సుధాకర్ 28,చింతలంక గ్రామం వాసి తన భార్య గుమ్మడి ప్రమీల ఈ నెల 01వ తేదీ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులకు చెప్పకుండా వెళ్లిపోవడం జరిగింది. ఈనెల 11తేదీ వరుకు ఇంటికి రాకపోయేసరికి ఉమ్మడి ప్రమీల తండ్రి అయిన గుమ్మడి నరసింహారావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై పోగులు సురేష్ తెలిపారు.

# అంగన్వాడి బడులు సమస్యల లోగిళ్ళు

**కొత్తగూడెం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** అంగన్వాడి కేంద్రాలు వంద శాతం అందుబాటులో ఉండాలని పిల్లలు లేరని సాకుతో అంగన్వాడి కేంద్రాలను మూసి వేయడం సరికాదని రానున్న విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని ప్రతి కేంద్రంలో కనీసం 20 మంది చిన్నారులు ఉండేటట్టు బడిబాట తరహాలో గ్రామాల్లో చిన్నారులను గుర్తించి కేంద్రంలో చేర్పించాలని, చిన్నారులకు అందించే పోషికాహారాలు నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి గ్రేడింగ్ ఇస్తామని మంచి గ్రేడింగ్ వచ్చిన కేంద్రాల సిబ్బందినీ ఎంపికైన జిల్లా అధికారులకు అవార్డులు ప్రకటిస్తామని ఈ మాటలన్నీ సాక్షాత్తు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రకటించారు. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ రాష్ట్రంలో పలు జిల్లాలలో అనేక చోట్ల అరకోర వసతులతో అంగన్వాడి కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. వెట్టి చాకిరి నడుమ అంగన్వాడి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీచాలని జీతాలతో బ్రతుకు వెళ్లదీస్తున్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అన్ని రకాలుగా కృషి చేసేందుకు దృష్టి సారించారు. రాష్ట్రంలో జిల్లాలలో ఉన్న మినీ అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. దీంతో అరొక్కర వసలతో జిల్లాలో పనిచేస్తున్న మినీ అంగన్వాడి కేంద్రాలు ఏకంగా మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేసి అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు వేతనాలను పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ వర్గం ఏకంగా మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలను చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆ సంబరాలు కాస్త మూడు నెలలు గడవకముందే ప్రభుత్వం నీరుగార్చింది. పెంచిన వేతనాలు చేతికందక అంగన్వాడి ఉపాధ్యాయులు అప్పుల ఊబిలో చిక్కుకుని భారం అవుతున్నప్పటికీ బాధ్యతగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

### భద్రాద్రి జిల్లాలో అంగన్వాడీల తీరు ఇలా...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 2060 అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటిలో 626 మెయిన్ అంగన్వాడి కేంద్రాలు , 853 మినీ అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. 853 సొంత భవనాలు ఉన్న అంగన్వాడి కేంద్రాలు, 762 అంగన్వాడికేంద్రాలుఅద్దెభవనాలలోనేనిర్వహిస్తున్నారు. 445 అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల భవనాలలోనే రెంటు లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలు అంగన్వాడీల నిర్వహణ పరిశీలిస్తే 5967 మంది గర్భిణీలు 6681 బాలింతలు, 30, 491 మూడు సంవత్సరాల్లోపు విద్యార్థులు 25479 మంది మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు గల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.



### జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి.. అంగన్వాడీల ఆధునీకరణకు 2కోట్లు మంజూరు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నెరవేస్తున్న అంగన్వాడి కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాలను బలోపేతం చేస్తూ అంగన్వాడీ కేంద్రాలలో అత్యాధునిక పరికరాలను సమకూరుస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని రెండు కోట్ల రూపాయలను మంజూరు చేశారు. దీంతో జిల్లాలో ఉన్న సొంత భవనం కలిగిన అంగన్వాడీ కేంద్రాలు సుమారు 346 కేంద్రాలలో చిన్నారులకు విద్యుత్ తాగునీటి, మరుగుదొడ్లు సౌకర్యాలను కల్పించారు. అంతేకాకుండా అంగన్వాడి కేంద్రాలను చిన్నారులను ఆకట్టుకునేలా అందమైన రంగులతో బొమ్మలను వేయించడం అంగనవాడి కేంద్రాల పరిసరాలలో చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించే ఉద్దేశంతో న్యూట్రిషన్ గార్డును పెంచే విధంగా ఆకుకూరలు కూరగాయ మొక్కలను పెంచే విధంగా కృషి చేశారు.

### ఆనందం లేని అప్ గ్రేడ్ ఎందుకు..?

### మంత్రి సీతక్క తొలి సంతకం ఎటుపాయే

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే కాకుండా అందులో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రస్తుతం అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీలో మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను చేపట్టిన మంత్రి సీతక్క రాష్ట్రంలో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్ గ్రేడ్ చేస్తూ మినీ నుంచి మెయిన్ అంగన్వాడి కేంద్రాలను చేసి అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలను సైతం పెంచారు. దీంతో నిన్న మొన్నటి వరకు 7800 వేతనాలు పొంది ఉపాధ్యాయులు ఏకంగా 13,650 రూపాయలు ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో సంబరాలు చేసుకున్న ఉపాధ్యాయులు పెంచిన మెయిన్ అంగన్వాడి ఉపాధ్యాయుల వేతనాలు అందించకుండా కాలయాపన చేస్తూ వారి ఆశలను అడియాశలు చేశారు. వేతనాలు పెంచిన అంటే పెంచి చివరకు విడుదల చేయకుండా ప్రస్తుతం మూడు నుంచి నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉంచారు. సకాలంలో వేతనాలు అందక అంగన్వాడి ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### బడిబాట విజయవంతం కోసం ప్రత్యేక డ్రైవ్

### ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్.. స్వర్ణలత లెనినా

జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తూ ఆ కేంద్రాలకు చిన్నారులను రప్పించే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్వర్ణలత లెనినా ఈ ఏడాది జూన్ 1 వ తేదీ నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ మొదటి వారంలో చేపట్టి బడిబాట కార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు తప్పనిసరిగా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ప్రతి ఒక్క ఉపాధ్యాయురాలు బాధ్యతతో పని చేయాలని నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మినరల్ వాటర్ సురక్షితమేనా..?

**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** ఇల్లందుతో పాటు పరిసర ప్రాంతాల్లో తయారవుతున్న మినరల్ వాటర్ సురక్షితమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో సుమారుగా 80 శాతానికి పైగా మినరల్ వాటర్ కు అలవాటు పడ్డారు. ఎక్కడికి వెళ్లినా కానీ ఎవరైనా మంచిని ఇస్తే మినరల్ వాటరా లేవా..అని అడిగే పరిస్థితి నెలకొంది. ఇలా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఈ మధ్య కాలంలో ఇష్టానుసారంగా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. ముఖ్యంగా ఈ వాటర్ ప్లాంట్లకు అనుమతులు ఉన్నాయో లేవో తెలియని పరిస్థితి. ప్రధానంగా నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? నీటి నమూనాలు సేకరిస్తున్నారా..? తదితర అనేక అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. వేసవి తాకిడికి తాగునీటి వినియోగం ఎక్కువ కావడం వల్ల మెజార్టీ ప్రజలు మినరల్ వాటర్ వైపు ఆసక్తి చూపుతున్నారు. వాటర్ ప్లాంట్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే విమర్శలున్నాయి. ప్రజా ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పట్ల సర్వత్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇల్లందు, పరిసర ప్రాంతాలలో పదుల సంఖ్యలో మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయి. ఇవి కాకుండా ఐఎస్ఐ మార్కు కలిగిన బ్రాండెడ్ మినరల్ వాటర్ కంపెనీలు బాటిల్స్, క్యాన్లలో నీటిని సరఫరా చేస్తుంటారు. అయితే ఈ నీరు ఎంత సురక్షితం అనే అనుమానాలు లేకపోలేదు. వేసవిలో రూ.కోట్ల వ్యాపారాన్ని నిర్వహించే మినరల్ వాటర్ ప్లాంట్లపై పర్యవేక్షణ ఎవరూ చూస్తున్నారనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు లేవని చెప్పొచ్చు. ఈ వాటర్ ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి నిర్ధరిస్తున్నారా..? నీళ్లను క్రమ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారా..? ఇవి తాగడానికి సురక్షితమేనా..? అని పర్యవేక్షించే వారెవ్వరూ లేకపోవడంతో వాటర్ ప్లాంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. వాటర్ ప్లాంట్ల నుంచి సరఫరా చేసే వాటర్ క్యాన్లు 90 సార్ల కంటే ఎక్కువగా వినియోగించితే అవి ఉపయోగించకూడదు. వాటర్ ప్లాంట్లలో ఏళ్ల తరబడి క్యాన్లను మార్చిన దాఖలాలు లేవని తెలుస్తుంది. కొన్ని వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు మాత్రం కొంతమేర నిబంధనలు పాటిస్తున్నట్టు సమాచారం.

### క్రమ పద్ధతిలో కానరాని శుద్ధి

మినరల్ వాటర్ ప్లాంట్లలో నీటిని క్రమ పద్ధతిలో శుద్ధి చేయడం లేదనే విమర్శలున్నాయి. బోరు నుండి వచ్చే నీటిలో మోతాదుకు మించి మినరల్స్ ఉంటాయి. మెగ్నీషియం, సల్ఫేట్, బోరాన్, మాంగనీస్ తదితర మినరల్ అతిగా ఉంటే అవి మనిషి శరీరానికి హాని కలిగిస్తాయి. ఈ జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి సాధారణ జలాలుగా మార్చుతారు. భార జలాలను ఆర్ఓ ప్లాంట్ల ద్వారా 3 దశల్లో ఫిల్టర్ చేస్తారు. మొదటి దశలో ఫ్రీ ఫైల్టరైజేషన్ సాలిడ్ వాటర్, రెండవ దశలో ఉప్పు శాతాన్ని తగ్గించడం, మూడోదశలో బ్యాక్టీరియాను తగ్గిస్తారు. మూడు దశల్లో ఏమాత్రం హెచ్చుతగ్గులు ఉన్న నీరు ఆరోగ్యానికి హానికరమని నిపుణులు అంటున్నారు. 100 లీటర్లను ఆర్ఓ ప్లాంట్ ద్వారా ఫిల్టర్ చేస్తే కేవలం 10నుండి 15లీటర్ల తాగునీరు మాత్రమే వస్తాయి. మిగిలిన నీరు తాగడానికి పనికిరాదు. అంతేకాకుండా గుర్తింపు పొందిన ఆర్ఓ ప్లాంట్లలో సైతం కనీస నిబంధనలు పాటించడం లేదనే విమర్శలున్నాయి. ప్రధానంగా ఒక బోరు వేసి భారీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసుకొని మినరల్ వాటర్ దందా కొనసాగిస్తున్నట్లు విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఏ అధికారి పర్యవేక్షణ ఉండదనే ధీమాలో వాటర్ ప్లాంట్లను నెలకొల్పి ప్రజల ప్రాణాలతో చెరగాటం ఆడుతున్న ఏ ఒక్క అధికారి అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవనేది తెలుస్తుంది.

### ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

మినరల్ వాటర్ నాణ్యతపై అనేక అనుమానాలు ఉన్నాయి. క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టారాజ్యంగా తయారు చేస్తుండడం వల్ల ఇవి నిత్యం తాగితే దీర్ఘ కాలంలో అనేక వ్యాధులు సక్రమించే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులకు ఆస్కారం ఉందనే ప్రచారం బాగా ఉంది. వీటివల్ల డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు లేకపోలేదు. టోటల్ డిస్పెన్సస్ సాలిడ్ (టీడీఎస్) 100 నుండి 300 శాతం లోపు ఉండాలి. ఇవి తక్కువైనా, ఎక్కువైనా హానికరమే. ఫుడ్ ఇన్స్పెక్టర్లు మాత్రం తాము ప్యాకేజీ వాటర్ బాటిల్స్, పౌచులను మాత్రమే పర్యవేక్షించే అధికారం ఉందని అంటున్నట్లు సమాచారం. 20 లీటర్ల క్యాన్లతో పాటు పెద్ద పెద్ద డ్రమ్ములలో మినరల్ వాటర్ నింపి ట్రాలీ, ఆటోలలో అమ్మే వాటర్ ను స్థానిక సంస్థలు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించకుండా ఇస్తానురాజ్యంగా నెలకొల్పిన వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేపట్టి నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# అవయవ దానం మనిషికి ఎంతో ప్రధానం





- **ఇల్లందు సబ్ డివిజనల్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు**

**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** మానవ జీవితంలో కళ్లు ఎంతో ప్రధానమైనవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి సూచనల మేరకు ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబసభ్యులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సూచనల మేరకు ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలను గుర్తించి వారికి ఖమ్మంలోని శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ లో ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. మనిషి కాళ్లు, చేతులు, ఇతర అవయవాలు సమస్యలు ఉంటే ఇబ్బంది ఉండదని, ప్రధానంగా కళ్లు లేకపోతే చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ చూస్తూ, కంప్యూటర్ వద్ద విధులు నిర్వహించడం వల్ల కళ్ల సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారి కండ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం డా. శరత్, నరేందర్ లు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం శరత్ మాక్స్ విజన్ వైద్యులను డిఎస్పి, ఇల్లందు సీఐ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటిపాముల సురేష్, రవీందర్, సబ్ డివిజన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన మాస్టర్ , మైండ్స్ విద్యార్థులు



**పాల్వంచ (రూరల్ ), ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి:** పాల్వంచ మండలం, పాండు రంగాపురం గ్రామంలో ఉన్న మాస్టర్ మైండ్స్ కిడ్స్ విద్య సంస్థ నుండి గురుకులంలో 10 సీట్లు సాధించిన విద్యార్థులు, జక్కుల మనీషా, సురేష్, గుగులోత్ భార్గవ్, సాయి, వీరభద్ర,రాజు, వేదశ్రీ నరసింహ చారి, పెరుగు నిహారిక, లింగస్వామి, జక్కుల ప్రశాంతి, రమేష్ నూకల, మధుశ్రీ, మహేష్ సోమనబోయిన బస్వంత్ కృష్ణ, పాండురంగాపురం నందు ఐదో తరగతి ప్రవేశానికి గురుకుల పరీక్షలలో అత్యధిక సీట్లు సాధించిన 10 మంది మాస్టర్ మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ రాజు జి వారికి అభినందనలు తెలియజేశారు. మాస్టర్ మైండ్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు కు గత ఫిబ్రవరి 23 న గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష నందు 10 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజు జి మాట్లాడుతూ పాల్వంచ మండల కేంద్రం నందు పాండురంగాపురం గ్రామం మాస్టర్ మైండ్స్ విద్యాలయం ప్రతి సంవత్సరం నవోదయ, ఐఐటి, గురుకులంలో మాస్టర్ మైండ్స్ విద్యాలయం సీట్లు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా మా సంస్థ నందు ప్రతి విద్యార్థికి ప్రత్యేక శిక్షణతో పాటు గ్రామస్థాయిలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. కాంపిటేటివ్ ఎగ్జాంలో సీట్లు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఇచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత మా మాస్టర్ మైండ్స్ స్కూల్ కు మాత్రమే సాధ్యం అని గర్వంగా తెలియజేస్తున్నాము. 2025-26 నుండి విద్యా సంవత్సరానికి గాను సీబీఎస్ఈ, అంకితభావం ఉపాధ్యాయులు విద్యా బోధన సాగిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జి చైతన్య , డైరెక్టర్ విజయ ప్రసాద్ బిసి ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు గీత, అనిత, పద్మ , మధు, శిరీష, రవళి, విజయ, సమీరా, రత్నమని, లక్ష్మి, యోగా కంప్యూటర్ టీచర్ మధు, తల్లిదండ్రులు విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్త సంచుల పంపిణి చేసిన మునిసిపల్ కమీషనర్







**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్, కాకతీయనగర్ లోని ప్రతి ఇంటికి పొడి, తడి చెత్త కోసం సంచులను మున్సిపల్ కమిషనర్ చింత. శ్రీకాంత్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొడిచేత్తను సంచిలో వేసి వారంలో బుధవారం, శనివారం వార్డుకు వచ్చే మునిసిపల్ వాహనంలో వేయాలని సూచించారు. అదేవిదంగా తడి చెత్తను ప్రతి రోజు మునిసిపల్ వాహనంలో వేయాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తగా విభజించేందుకు అవగాహన కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, సానిటరీ ఇన్స్పెక్టర్ లాలీయా, జవాన్లు, ఆర్పీలు, టియంసి, సిఓలు పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం

- **మున్సిపల్ కమిషనర్ చింత. శ్రీకాంత్**



**ఇల్లెందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** మోటార్లు మరమ్మత్తు జరుగుతున్నందున పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చింత. శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఉదయం వరకు మరమ్మత్తులు పూర్తవుతాయని, అంత వరకు నీటి సరఫరాకు కలిగే అంతరాయం పట్ల ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా పోషణ పక్షం వేడుకలు

- **ప్రతి బిడ్డను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి : సిడిపిఓ కే.ఎం తార**





**టేకులపల్లి, ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రెగ్గళ్ళపాడు పంచాయతీ పడమటి గూడెం అంగన్వాడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పోషణ పక్షం వేడుకలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిడిపిఓ కే.ఎం తార, సూపర్వైజర్ బి. నిర్మల లు తెలిపారు. ప్రతి బిడ్డను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వారితో పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ బాల్య వివా హాలు, లింగ వివక్షత, మొదలగునవి చర్చించడమైనది. పోషకాహారం పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి టీచర్ అంతోటి లీలా బాయ్, శ్రావణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహా సభలను జయప్రదం చేయండి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యు అభిమన్యు**



**టేకులపల్లి, ఏప్రిల్11, ప్రజాజ్యోతి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహా సభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి బయ్యు అభిమన్యు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు ఉద్యమాల గడ్డ అయిన ఖమ్మం జిల్లాలో ఏప్రిల్ 25,26,27 తేదీలలో జరుగుతాయని వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా , విద్య కార్పొరేటీకరణ, వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం అనునిత్యం పోరాడుతుందని వారు తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులను నాణ్యమైన భోజనం అందించాలని, వారికి మౌలిక సదుపాయాలు విధిగా అందించాలని అనేక పోరాటాలు చేసిన ఘనత ఎస్ఎఫ్ఐదేను వారు తెలిపారు. కళాశాలలో , యూనివర్సిటీలలో చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్ , ఫెలోషిప్ ల సాధనే లక్ష్యంగా పోరాడుతోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతోందన్నారు. విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేయకుండా ఈ పాలక వర్గాలు తుంగలో తొక్కుతున్నాయని వారు ఆరోపించారు. ఈ దేశానికి దిక్సూచిగా ఉండే విశ్వవిద్యాలయాలకు సరైన నిధులు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఖాళీలను భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయ విద్యను అగమ్యగోచరంగా మార్చివేస్తున్నారని వారు ఆరోపించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వ విద్యకు తూట్లు పొడుస్తున్నారు అని ఆరు ఆరోపించారు. ప్రభుత్వ విద్య పరిరక్షణే ధ్యేయంగా సాగే ఈ విద్యార్థి ఉద్యమ ప్రస్థానంలో ఎంతో మంది విద్యార్థి నాయకులను కోల్పోగా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొంటున్నామని వాళ్ళు వారు తెలిపారు. ఇంతటి పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తిని అనునిత్యం విద్యార్థులలో రగిలిస్తూ చైతన్య పరుస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘం రాష్ట్ర 5వ మహాసభలను విద్యార్థులు , మేధావులు, ఉపాధ్యాయులు వేల సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేందర్, సుధీర్ ప్రశాంత్, నవీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కంకర తేలిన రోడ్డు..

- ప్రమాదాల భారిన ప్రజలు
- ప్రజా ప్రతినిధులు, అధికారులు జర రోడ్డుపై చొరవ చూపరూ..





**టేకులపల్లి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** మండలంలోని కోక్యతండా గ్రామాల్లో నాసిరకంగా రోడ్డు వేయడం వల్ల కొన్ని రోజుల తర్వాత కంకర తేలి నిత్యం ద్విచక్ర వాహనాలు గాని ఆటోలు గానీ ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామ ప్రజలు శుక్రవారం నిరసన తెలియజేశారు. శతాబ్దాలు మారిన రోడ్డు బాగుపడట్లేదని కోక్య తండ ప్రజలు ఆరోపిస్తున్నారు. టేకులపల్లి చేరుకోవాలి అంటే దిన దిన గండంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని గర్భిణీ మహిళలు అత్యవసరంగా హాస్పిటలకు రాత్రి పూట వెళ్లాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్ అంటే కోక్యతండ కు శాపంగా మారిందని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. బీటీ రోడ్డు అంటే గ్రామాలకు ఒక బంగారు బాటని అర్థం కాని మాకు మాత్రం అట్లా ఏమీ లేదని మమ్మల్నినరకంలో పడేస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో మాత్రమే కోక్య తండా గ్రామ ప్రజలు గుర్తుకొస్తారని వారు ఆరోపిస్తున్నారు. భూమి గుండ్రంగా తిరిగితే ఎలా ఉంటుందో మా గ్రామ ప్రజలు టేకులపల్లి గాని మరి వేరే ఇతర గ్రామాలకు వెళ్లాలన్న గాని మా ఊరు చుట్టూ గుండ్రంగా కూడా రోడ్డు పరిస్థితి ఇదే దారుణంగా ఉందని మమ్మల్ని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు కాస్తయినా దయ చూపాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు రోడ్డు పై చొరవ చూపి ప్రాణాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ కాన్ఫరెన్స్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ప్రసంగిస్తు మహాత్మ జ్యోతిరావు పూలే ఆధునిక సామాజిక ఉద్యమ కారుడు అని మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మారపాక రమేష్, కిలారు పురుషోత్తం, కటకం పుల్లయ్య, యసా యుగేందర్ తదితరులు ప్రసంగిస్తు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపి కృష్ణ, కార్యదర్శి మాధవ రావు, కార్యవర్గ సభ్యులు పార్వతి, రమేష్, చిన్ని కృష్ణ, అరుణ్, ఇతర న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**ఇల్లందు, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మహాత్మా జ్యోతిరావ్ పులే 198వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెకె కాలనీలోని సిఇఆర్ క్లబ్ లో ఏరియా జియం వీసం కృష్ణయ్య మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న పూణేలో జన్మించారని, పూలే మహిళలు అణగారిన సమాజాలకు విద్యా సమానత్వం కోసం ఎంతో పోరాటం చేశాడన్నారు. పూలే భారతదేశానికి చెందిన ప్రముఖ సామాజిక సంస్కర్త, రచయిత అని, పూలే మహిళలు అందరూ చదువుకోవాలని ఎంతో పోరాటం చేశారని పేర్కొన్నారు. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి భాయ్ పూలే ని ఉపాధ్యాయురాలుగా నియమించాడని తెలిపారు. వితంతువులకు పునర్వివాహం చేయాలని ఎంతో కృషి చేశాడని, వితంతువులు, గర్భిణీ స్త్రీల కోసం ఆశ్రమాన్ని స్థాపించాడన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు బి. నాగేశ్వరరావు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, ఏజియం (ఐఈడి) గిరిదర్ రావు, జెకె ఓసి ఎస్ఓయం, బీసీ, ఓబీసీ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పులి పూర్ణచందర్, బిసి లైజనింగ్ అధికారి నాగ శేషు, బీసీ, ఓబీసీ బ్రాంచ్ సెక్రటరీ యాదగిరి, సెక్రటరీ బి. కోట సాంబయ్య, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత కె. రామారావు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా కథాక విష్కరణ చేస్తున్న ముత్యాల విశ్వనాథం

- రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలి.
- రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి-- రైతు సంఘం(ఏఐకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం.
- ఘనంగా రైతు సంఘం (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ ఎదుట రైతు సంఘం (ఏఐకేఎస్) 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1929లో బీహార్ రాష్ట్రంలో జమీందార్ దాడులకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ఆ రాష్ట్ర రైతులంతా సంఘటితంగా పోరాడుతున్న క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న రైతుల సమస్యలపై ఉద్యమాలు కొనసాగించడానికి 1936 ఏప్రిల్ 11న లక్నో నగరంలో అఖిల భారత కిసాన్ సభ పేరుతో రైతు సంఘం ఆవిర్భవించిందని తెలిపారు. రైతు సంఘం ఏర్పడిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై గిట్టుబాటు ధరల కోసం పంట నష్టపరిహారాల కోసం అనేక పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల చేపట్టిన పోరాటానికి నాయకత్వం వహించిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని స్పష్టం చేశారు. వేదికలపై రైతే రాజు అని, రైతే దేశానికి వెన్నుముకని ప్రగల్బాలు పలుకుతున్న పాలకులు రైతుల సమస్యలు పరిష్కరించడంలో గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు అందించడంలో విఫలం చెందారని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించే విధంగా పాలకులు చర్యలు చేపట్టాలని, నాణ్యమైన సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలకు రైతులంతా సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు Ysగిరి, కోడి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొంగర అప్పారావు బానోత్ రంజిత్, భూక్యా విజయ, జకరయ్య, బిక్కులాల్, సత్యనారాయణ, దన్ సింగ్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, రామారావు, వెంకన్న పాల్గొన్నారు.



## బలహీన వర్గాల ఆశాజ్యోతి "మహాత్మ జ్యోతిరావు పూలే"

- ఘనంగా పూలే జయంతి వేడుకలు





**అశ్వారావుపేట ,ఏప్రిల్11,ప్రజాజ్యోతి:** భారతీయ సామాజిక కార్యకర్త, కుల రహిత సమాజానికి కృషి చేసిన సంఘ సంస్కర్తగా, తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, సిపిఎం నాయకులు,బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ లో సిపిఎం మండల కార్యదర్శి ప్రసాద్, బీసీ సంఘాలు,పలు పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావుపూలే 198 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రింగ్ రోడ్డు సెంటర్లోని మహా మహాత్మ జ్యోతిరావు పూలే, విగ్రహానికి నివాళులర్పించిగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ చదువు అందరికీ ఎంతో అవసరమని స్వతహాగా పాఠశాలను ప్రారంభించిన ఆదర్శ ప్రాయుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడుగా సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో విద్య ఎంతో అవసరమని మహిళల విద్య పట్ల ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తిగా పేరుగాంచారని కొనియాడారు. స్వార్థం కోసం కాకుండా లాభాపేక్ష లేకుండా భారత దేశంలో సేవ చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.అటువంటి ఆయన మనందరికీ ఆదర్శ ప్రాయుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుడితి చిరంజీవి నాయుడు, మడిపల్లి వెంకటేశ్వరరావు, రమేష్, బీసీ సంఘాల నాయకులు అంకోలు వెంకటేశ్వరరావు, సోమని రాజా రమేష్ , లక్కినేని నరేంద్ర, బొడ్డుపల్లి గురునాథం, మైనం రామకృష్ణ, ఎస్కే రహమత్, తదితరులు పాల్గొన్నారు.